భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 9, మే, 2025 | ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం | పేజీలు : 4

నిరుద్యోగుల కలలు నెరవేర్చేందుకు

## అన్ని శాఖల్లో నియామకాలు: పొన్నం



2

ఎన్ని అప్పులున్నా..

# సంక్షేమ పథకాల అమలు

- ఏడాదిలో ఆరోగ్యశాఖకు 11,487 కోట్లు వెచ్చించాం: భట్టి
- 450 కోట్లతో రాష్ట్రంలో 90 ట్రామా సెంటర్లు: దామోదర
- పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందిస్తాం: తుమ్మల
- ఖమ్మానికి మణిహారంలా ప్రభుత్వ వైద్య కాలేజీ: పొంగులేటి





**ఖమ్మం, మే 8 (భద్రాద్రి న్యూస్):** ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందని, ఉద్యోగుల డిమాండ్లు, సమస్యలు పరిష్కారానికే అధికారులతో కమిటీ వేశామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో వైద్య, ఆరోగ్యశాఖకు 5,959 కోట్ల కేటాయింపులు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యం కోసం ఏడాదిలోనే రూ.11,487కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాధపాలెం మండలం బాలప్పేట సమీపంలో రూ.130 కోట్లతో కొత్తగా నిర్మిస్తున్న ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనాలకు గురువారం మంత్రులు భట్టి, దామోదర, తమ్మల, పొంగులేటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పదేళ్ల పాలనలో ఉద్యోగుల కోసం బీఆర్ఎస్ ఏం చేసిందో చెప్పాలన్నారు. ఫామ్‌హౌసలో పడుకున్న వారు ఇప్పుడు ప్రేలాపనలు చేస్తున్నారని విమర్శించారు. ఆరోగ్యశ్రీకి గత పాలకులు ఏడాదికి రూ.54.12కోట్లు ఖర్చుచేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటికే రూ.306కోట్లు ఖర్చు చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఎనిమిది మెడికల్ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో రూ.450కోట్లతో 90 ట్రామా సెంటర్లు ఏర్పాటు చేయనున్నామని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. ఖమ్మానికి మణిహారంలా ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటవుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించే లక్ష్యంతో పనిచేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ అనేక ఆర్థిక ఇబ్బందు లున్నా తమ ప్రభుత్వం మెడికల్, నర్సింగ్ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మిస్తున్నందున ఇక్కడ నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని కోరారు. కాగా, ఖమ్మం జిల్లా ఆస్పత్రిని గురువారం మంత్రుల బృందం సందర్శించింది.

ఐటీడీఏ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతలు

## పీవోలకే ఇవ్వాలి

- మంత్రి సీతక్క



**హైదరాబాద్, మే 8 (భద్రాద్రి న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల పథకం బాధ్యతలను జిల్లాల వారీగా కలెక్టర్లు పర్యవేక్షిస్తుండగా.. ఐటీడీఏల పరిధిలో మాత్రం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ల (పీవో)కు అప్పగించాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు. గురువారం సచివాలయంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు జ్యోతిబుద్ధ ప్రకాశ్, వీపీ గౌతమ్‌లతో సమావేశమైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐటీడీఏ పరిధిలో ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఐటీడీఏ పీవోలకు పంపి అర్హులను గుర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఐటీడీఏల పరిధిలో చాలా మంది పాకల్లోనే ఉంటున్నారని, వారికి మొదటి ప్రాధాన్యత కింద ఇళ్లను మంజూరు చేయించాలని సూచించినట్టు మంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

ఇంటర్మీడియట్ పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి

## యు డైస్ ప్లస్ పోర్టల్ నందు నమోదు అవ్వాల్సిందే

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం, మే 8 (భద్రాద్రి న్యూస్):-**
ఇంటర్మీడియట్ పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి యు డైస్ ప్లస్ హోటల్ నందు కచ్చితంగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం ఐడి వోసి కార్యాలయం సమావేశం మందిరం నందు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం లో బాలికల కంటే బాలురు వెనుకబడి ఉండటానికి గల కారణాలను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ లో కూడా డిజిటల్ ఎడ్యుకేషన్ మరియు ఫేషియల్ అటెండెన్స్ ప్రవేశ పెట్టేలా చూడాలన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలలో అతిపెద్ద మైదానాలు ఉన్నప్పటికీ ఇంకుడు గుంతల నిర్మాణం జరగడం లేదని, వెంటనే అన్ని కళాశాలల్లో ఎకరాకి ఐదు ఇంకుడు గుంతలు లు నిర్మించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ కళాశాలలో పరీక్షకు హాజరైన సంఖ్యకు, యు డైస్ ప్లస్ నందు నమోదు కు చాలా తేడాలు ఉన్నాయని, అట్టి కళాశాల ప్రిన్సిపాల్ లను పిలిపించి జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అందరూ ఇక్కడే విద్యార్థులందరినీ యుడైస్ ప్లస్ పోర్టల్ లో నమోదు చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి మరియు కోఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల కలలు నెరవేర్చేందుకు అన్ని శాఖల్లో నియామకాలు: పొన్నం



**హైదరాబాద్, మే 8 (భద్రాద్రి న్యూస్):** అన్ని వర్గాల పోరాటంతోనే తెలంగాణ సాధించుకున్నామని, నిరుద్యోగుల కలలు నెరవేర్చేందుకు ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో 60వేలకు పైగా ఉద్యోగ నియామకపత్రాలు అందజేశామన్నారు. సమస్యలను అధిగమించి ఉద్యోగ నియామకాలను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గురువారం సచివాలయంలో సంక్షేమ వసతి గృహాల అధికారులు (హెచ్‌డబ్ల్యూవో)గా ఎంపికైన వారికి మంత్రి చేతులమీదుగా నియామకపత్రాలు అందజేశారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. నియామకపత్రాలు అందుకున్న 132 మంది సంక్షేమ వసతిగృహాల అధికారులు తమ వృత్తిలో ప్రత్యేక గౌరవా న్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు మా ర్గదర్శకంగా నిలవాలని, హెచ్‌డబ్ల్యూవోలు నిబద్ధతతో పనిచేయాలన్నారు.




# నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

**అశ్వరావుపేట ,మే 8 (భద్రాద్రి న్యూస్):-**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట పట్టణంలో గురువారం ఉదయం పోలీసులు నిషేధిత గంజాయిని ఐదున్నర కేజీలు స్వాధీనం చేసుకున్నారు దాని విలువ. రెండు లక్షల 75000 ఉంటుందని అంచనా వేశారు ఊట్లపల్లి నుండి అశ్వారావుపేటకు వైపు కు మూడు మోటార్ సైకిల్ పై ఏడుగురు వ్యక్తులు వస్తున్నారన్న సమాచారంతో వాహనాలు తనిఖీ చేస్తూండగా అశ్వారావుపేట పోలీసులు హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో వారిని పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినారు వారి వివరాలు షేక్ ఫిరోజ్ ఖాన్. గండికోట ప్రభుకుమార్. పసుపులేటి గోపీచంద్. వీరు ముగ్గురు అశ్వారావుపేటకు చెందిన వారు కాగా . పుట్ట జగదీష్ జంగారెడ్డిగూడెం. ఆవుల సుధీర్ రెడ్డి ఈర్లపాడు శావల్యాపురం మండలం. తిరువీధుల కార్తీక్ ఉప్పలూరు కంకిపాడు మండలం. బుల్లా సంజయ్ చంపాపేట్ హైదరాబాద్. పట్టుబడినారు. రాము అనే గంజాయి వ్యాపారి మరి కొంతమంది పరారీలు ఉన్నట్లు



తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో అశ్వారావు పేట సిఐ పి నాగరాజు, ఎస్సై యయాతి రాజు, హెడ్ కానిస్టేబుల్ నాగేంద్రరావు,పీసీలు హరిబాబు,కృష్ణ ప్రసాద్,రమేష్ రావు,రామకృష్ణ,నరేష్ బాబు,భానుచందర్,ఎన్ వెంకటేశ్వరరావు,బి సంతోష్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# వాహనదారులకు పోలీసుల హెచ్చరిక

**- రాత్రి వేళల్లో గేదల పట్ల జాగ్రత్త**

**- పలు సూచనలు సలహాలు ఇచ్చిన కూసుమంచి ఎస్ఐ : నాగరాజు**

పొన్నం ఉపేందర్ నాయుడు భద్రాద్రి న్యూస్/ పాలేరు ప్రతినిధి :
వేసవి కాలంలో పశువులను వదిలివేయడం వల్ల రోడ్లపై వాటి సంచారం పెరిగిందని ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈదురు గాలులు అకాల వర్షాల వల్ల గేదెలు రాత్రి సమయ సమయాల్లో వాహనదారులు డ్రైవ్ చేస్తూ ఉన్నప్పుడు కనిపించకపోవడం వల్ల వాహనదారులు జాగ్రత్త వహించాలని కూసుమంచి మండల పోలీసులు హెచ్చరించారు ఈ మేరకు స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు వేసవి కాలంలో గేదెలను బహిరంగ ప్రదేశాల్లో వదిలివేయడం సర్వసాధారణంగా మారిందని దీంతో రహదారులపై గేదలు తిరుగుతూ వాహనదారులకు ప్రమాదకర పరిస్థితులను సృష్టిస్తున్నాయని ఆయన తెలిపారు ముఖ్యంగా రాత్రి సమయంలో గేదెలు రోడ్డుపై ఉన్నప్పుడు అవి స్పష్టంగా కనిపించకపోవచ్చు ఇలాంటి పరిస్థితుల్లో వాహనదారులు వేగాన్ని తగ్గించి అప్రమత్తంగా డ్రైవింగ్ చేస్తూ ఉండాలి అని ఎస్సై నాగరాజు సూచించారు.



# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు




**కొత్తగూడెం అర్బన్, మే 8 (భద్రాద్రి న్యూస్):**
అవకాశం ఉన్న ప్రతి బ్యాంక్ బ్రాంచ్ లోనూ ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సత్యనారాయణ అన్నారు. భూగర్భ జలాల పరిరక్షణకు ఈ ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడతాయని, నీటి వనరుల సంరక్షణ భావితరాలకు శ్రీరామ రక్ష అని ఆయన అన్నారు. ఎస్.బి.ఐ. రుద్రాంపూర్ బ్రాంచ్ లో ఇంకుడు గుంత తవ్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఈశ్వర్ రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, హెచ్.ఆర్. మేనేజర్ రాములు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ హెచ్ వో గా భాధ్యతలు స్వీకరించిన ఇన్స్‌పెక్టర్లు



**ఖమ్మం ప్రతినిధి, మే 8 (భద్రాద్రి న్యూస్):-**
ఇటీవల జారీ చేసిన ఇన్స్‌పెక్టర్ల బదిలీల ఉత్తర్వుల నేపథ్యంలో ఈరోజు ఎస్ హెచ్ వో లు ఖమ్మం వన్ టౌన్ ఇన్స్‌పెక్టర్ టి. కరుణకర్, ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్‌పెక్టర్ మోహన్ బాబు, టాస్క్ ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ గా డి. రమేష్ భాధ్యతలు స్వీకరించారు. భాధ్యతలు స్వీకరించిన ఆనంతరం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గారిని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా భాధ్యతలు స్వీకరించిన ఇన్స్‌పెక్టర్లకు పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు.

# టి.జి.ఆర్.జే.సి. సెట్ ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలి

**- తెలంగాణ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ బి. రమ**

**ఖమ్మం ప్రతినిధి, మే 8 (భద్రాద్రి న్యూస్):-**
మే10న నిర్వహించు టి.జి.ఆర్.జే.సి. సెట్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్ లను **https://tgrjdc.cgg.gov.in** వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని తెలంగాణ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ బి. రమ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి గ్రూపులలో చేరుటకు మే 10న ప్రవేశ పరీక్ష టిజిఆర్.జే.సి. సెట్ జరుగుతుందని, ఈ ప్రవేశ పరీక్ష హాల్ టికెట్ లను వెబ్సైట్ నుండి అభ్యర్థులు డౌన్లోడ్ చేసుకోవాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 8008118813 నందు సంప్రదించాలని జిల్లా కో ఆర్డినేటర్ రమ ఆ ప్రకటనలో పేర్కొన్నారు..




# వాసవి నామస్మరణతో మార్మోగిన ఇల్లెందు హరిహర క్షేత్రం



**ఖమ్మం ప్రతినిధి, మే 8 (భద్రాద్రి న్యూస్):-**
వాసవి మాత కన్యకా పరమేశ్వరి చరిత్రను పిల్లల పాఠ్య పుస్తకాలలో చేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరిన వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవికిరణ్ వాసవి మాత దేశభక్తి, నిజాయితీ, సామాజిక సేవ, సహనం మొదలైన వాటి గురించి చెప్పినారు అదే బాటలో ప్రతి ఒక్కరు నడవాలని ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు పొద్దుటూరు నాగేశ్వరరావు కోరారు. వాసవి మాత ఆదిపరాశక్తి అవతారం అని స్త్రీ గౌరవాన్ని కాపాడడానికి, ధర్మాన్ని రక్షించడానికి కలియుగంలో అవతరించారని పట్టణ అధ్యక్షులు అర్వపల్లి రాధాకృష్ణ తెలిపారు.
వైశాఖ శుద్ధ దశమి బుధవారం ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా హరి హర క్షేత్రం లో కొలువై ఉన్న వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రాత: కాలం నుండి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, కలశా స్థాపన, నూతన వస్త్రాలంకరణ, ప్రత్యేక పూజలు, గోశాలలో గోపూజ మరియు గోగ్రాసం తినిపించుట తర్వాత మహిళా మణులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలో మరియు అమ్మవారికి వడి బియ్యం వేడుకలో పాల్గొనడం జరిగింది వారికి ఆర్యవైశ్య మహాసభ మరియు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో లక్కీ డిప్ ద్వారా మూడు చీరలను బహుమతులుగా



అందజేసి తీర్థ ప్రసాదాలు ఇచ్చిన అనంతరం వచ్చిన భక్తులకి అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నాగేష్, ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ యువజన అధ్యక్షులు పొద్దుటూరు నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అనుబాబు, వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవికిరణ్, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కటకం సత్యేంద్ర కుమార్, తీర్థాల నాగరాజు, హరి హర క్షేత్రం ఆలయ కమిటీ డైరెక్టర్లు కండే రమేష్, పల్లెర్ల చంద్రశేఖర్, వాసవి క్లబ్ ఆఫీసర్స్ ఎలుగురి మధుబాబు, సైఫా రాజశేఖర్, నాగమల్ల జయశంకర్, లీగల్ సెల్ అడ్వైజర్ తాటిపల్లి సుబ్బారావు, ఆర్యవైశ్య మహాసభ మరియు వాసవి క్లబ్ సభ్యులు చందా భద్రం, తమ్మిశెట్టి నరసింహారావు, మైలవరపు బసవయ్య, గౌరిశెట్టి కృష్ణ, గౌరీశెట్టి నగేష్, చందా చక్రధర్, గందే సురేష్, ఎలుగురి వినోద్, డాక్టర్ అర్వేపల్లి రేవంత్, కురువెల్లి రాజేశ్వరరావు, దివ్వెల నాగేశ్వర రావు, దివ్వెల సత్యనారాయణ, బోనగిరి రమేష్, గ్రంథసిరి నరేందర్, పెండ్యాల మధు, మొదడుగు మహేష్, కండె శివ కుమార్, యలగందుల సాయి, యం. నరసింహారావు మరియు ఆర్యవైశ్య పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# టి జి ఆర్ జె సి సెట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

**- పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్**
**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం ప్రతినిధి, మే 8 (భద్రాద్రి న్యూస్):-**
మే 10 వ తేదిన ఖమ్మం కమిషనరేట్ పరిధిలో 27 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే టి జి ఆర్ జె సి సెట్ – 2025 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:30 వరకు సెక్షన్ 163 **BNSS** యాక్ట్ –2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.
ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# భారత సైన్యానికి ప్రభుత్వానికి అండగా ఉంటాం

**- భారత సైన్యం కు శుభాకాంక్షలు తెలియజేసిన వాసిరెడ్డి మురళి**




**చుంచుపల్లి ,మే 08( భద్రాద్రి న్యూస్ ):** పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో భారత సైన్యానికి మద్దతు తెలుపుతూ గురువారం విద్యానగర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ పెహల్గామ్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా ఉగ్రవాద నిర్మూలనకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ దేశ భద్రత కు నిదర్శనం అన్నారు. సైన్యం నిర్వహించిన దాడులు దేశం గర్వపడేలా చేశాయన్నారు. ఈ సందర్భంగా భారత సైనికులకు ప్రభుత్వాలకు అండగా ఉంటామని దేశంలో ని ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా అందరం ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. చుంచుపల్లి మండలం నుండి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎటువంటి సహకారాన్ని అయినా అందిస్తామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాస్ సీపీఐ నాయకులు డి. వెంకన్న జి. వీరస్వామి తోట రాజు బండారి మల్లయ్య కృష్ణయ్య చావా శ్రీను పాలమూరు శ్రీనివాసు భూక్యా జనార్ధన్ భాగం మాధవరావు రాంజీ కృష్ణయ్య భాగం మహేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీఏ మెంబెర్ బాదర్ల జోషి ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు




**కొత్తగూడెం అర్బన్, మే 8 (భద్రాద్రి న్యూస్ ):–** తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను రవాణా శాఖ బోర్డు సభ్యులు బాదర్ల జోషి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పళ్ళు, బ్రెడ్ పంచిన అనంతరం జ్యోతి అనాధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం పెప్పర్ స్ప్రే ను సైతం ఎదుర్కొని పోరాడిన యోధుడు పొన్నం ప్రభాకర్ అని ప్రజల మనిషిగా, ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో ఉండే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, టెలికాం బోర్డు సభ్యులు కనకరాజు, పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ బానోత్ అనిత, మాజీ ఉప సర్పంచ్ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, బాలాజీ, కున్సోత్ కిషన్, మాజీ కౌన్సిలర్ తలుగు అనిల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

# ఒప్పంద ఉద్యోగాలకు దరఖాస్తుల చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**భద్రాద్రి కొత్తగూడెం, మే 8 (భద్రాద్రి న్యూస్):-**
ఒప్పంద ఉద్యోగాలకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ప్రపంచ బ్యాంకు సహకారంతో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ర్యాంప్ పథకానికి ఒప్పంద పద్ధతిలో మేనేజర్, సహాయ మేనేజరు పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్, పరిశ్రమల శాఖ జీఎం తిరుపతయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్య ర్థులు ఈ నెల 10వ తేదీలోపు **www.nimsme.gov.in** వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఐ డి ఓ సి కార్యాలయంలో ని పరిశ్రమల శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.